బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

రాము భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, మే 17 : పిడుగుపాటు, విద్యు దాఘాతానికి గురై మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను శుక్రవారం కల్వకు ర్తిలో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి పరా మర్శించారు. కడ్తాల మండలం వాసుదేవా పూర్ గ్రామానికి చెందిన ప్రవీణ్‌చారి పిడు గుపాటుకు గురై మృతిచెందగా, మాడ్గుల గ్రామానికి చెందిన నిరంజన్‌గౌడ్ తీవ్రంగా గాయపడి యెన్నం దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. కల్వకుర్తి ప్రభుత్వ దవా ఖాన మార్చురీలో ఉన్న ప్రవీణ్‌చారి భౌతిక కాయానికి ఎమ్మెల్యే కశిరెడ్డి నివాళులర్పిం చారు. బాధిత కుటుంబ స భ్యులను ఓదార్చి రూ.5వేలు ఆర్థిక సా యం అందిం చారు. అదేవిధంగా యెన్నం దవాఖానలో చికిత్స పొందుతున్న నిరంజన్‌గౌడ్‌ను పరా మర్శించి రూ.5వేల ఆర్థిక స హాయాన్ని అందించారు. బుధవారం రాత్రి విద్యుత్ ప్రమాదానికి గురై ప్రాణాలు కో ల్పోయిన కల్వకుర్తి వాసి రాము కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఎమ్మెల్యే వెంట పలువురు నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు ఉన్నారు.

చదువులో రాణిస్తూ ఉన్నతంగా ఎదగాలి

- అదనపు ఎస్పీ సీహెచ్ రామేశ్వర్

విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న అదనపు ఎస్పీ రామేశ్వర్

నాగర్‌కర్నూల్, మే 17: బాలికా భద్రత పై ప్రతి విద్యార్థిని అవగాహన కలిగి ఉండా లని అదనపు ఎస్పీ సీహెచ్ రామేశ్వర్ సూ చించారు. శుక్రవారం పట్టణంలోని ఇన్‌స్టి ట్యూట్‌లలో కంప్యూటర్ తరగతులకు హాజ రయ్యే జిల్లా కేంద్రంలోని సీఎన్‌ఆర్ పాఠ శాలలో విద్యార్థినులకు షీటీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొ ద్ది రోజులుగా నాగర్‌కర్నూల్ జిల్లాకు సం బంధించిన ఓ ప్రైవేట్ కంప్యూటర్ ఇనిస్టి ట్యూట్‌కు వచ్చే అమ్మాయిలను వేధింపుల కు గురిచేస్తున్నారనే సమాచారంతో పట్ట ణంలోని మూడు కంప్యూటర్ ఇనిస్టిట్యూట్ల కు చెందిన బాలికలకు భద్రతపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులు ఒక ల క్ష్యంతో చదువులో రాణిస్తూ ఉన్నతంగా ఎదగాలన్నారు.

ఎలాంటి వేధింపులు ఎదురైనా షీటీం నెంబర్ 8712657676కు కాల్ చేయాల ని సూచించారు. కార్యక్రమంలో షీటీం ఏఎస్సై విజయలక్ష్మి, షీటీం సభ్యుడు వెంక టయ్య, కంప్యూటర్ ఇనిస్టిట్యూట్ బాధ్యు లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- ఎస్సై రామన్‌గౌడ్

సైబర్‌నేరాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై రామన్‌గౌడ్

పెంట్లవెల్లి, మే17 : సైబర్ నేరాలపై అప్రమ త్తంగా ఉండాలని ఎస్సై రామన్‌గౌడ్ ప్రజలకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని పో లీస్‌స్టేషన్ ఆవరణలో మండల ప్రజలకు సైబర్ నేరాలపై ఎస్సై ఆధ్వర్యం లో పోలీసులు ఆవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాల తోపాటు, దొంగ తనాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్త లను వివరించారు.. అనంతరం ఎస్సై మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తు లు తమ మొబైల్‌కు ఫోన్ చేసి బ్యాంక్ ఖా తా వివరాలు, ఓటీపీ చెప్పాలంటే వివరా లు ఇవ్వోద్దన్నారు. రాత్రి వేళ ఆరుబయట నిద్రించే వారు ఇండ్లకు తాళాలు వేయాల న్నారు. ఇతర గ్రామాలకు వెళ్లేవారు ఇంటి పక్కల వారికి సమాచారం ఇచ్చి వెళ్లాలన్నా రు. ముఖ్యంగా తమ ఇండ్లలో బంగారు ఆ భరణాలు, నగదును బ్యాంక్ లాకర్లలో భ ద్రపరుచుకోవాలని, అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలన్నారు. వీధు ల్లో అనుమానిత వ్యక్తులు తిరుగుతుంటే పోలీ సులకు సమాచారం అందించాలని సూ చించారు. పిల్లలకు వాహనాలు ఇవ్వొదన్నా రు. ఈతకు వెళ్లి ప్రమాదాలకు గుర య్యే అవకాశం ఉందని పిల్లల విషయంలో తల్లి దండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూ చించారు. కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది రాజన్‌గౌడ్, విష్ణుమూర్తి, కురుమూ ర్తి, మహేశ్, రాజశేఖర్, కల్పన ఉన్నారు.

అంతర్జాతీయ కరాటే పోటీల్లో విద్యార్థి ప్రతిభ

బంగారు పతకాన్ని అందుకుంటున్న కృష్ణతేజ్

వంగూరు, మే17: అంతర్జాతీ కరాటే ఓపెన్ చాంపియన్‌షిప్ పోటీల్లో మండలానికి చెందిన విద్యార్థి ప్రతిభ చాటి బంగారు పతకం సాధించినట్లు కరాటే మాస్టర్ కే.సా మ్యూల్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 10,11,12 తేదీల్లో మలేషియా లో ని ఇపోసిటీ పెరాక్‌అరెనా స్టేడి యంలో జరిగిన పోటీల్లో నిజామ బాద్ గ్రామానికి చెంది న కృష్ణతేజ్ 16ఏండ్ల లోపు 50 కేజీల విభా గంలో బంగారు, కట్టాస్‌లో కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థికృష్ణతేజ్‌ను మాస్టర్ సామేల్, తల్లిదండ్రులు, గ్రామ స్తులు అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ Veritas Sainik School, Shamirpet, Hyderabad - 502279, we are hiring Teachers, Vice Principal (PGT with VP Experience) Pre Primary (Mother Teacher) PRT : Telugu, Hindi, English, Science, Social, Computers, Dance, Music, Art & Craft Eligibility. NTT / Montessori / D.Ed / B.Ed / HPT / TPT; TET/CTET Qualified with CBSE Experience (Sainik School Experience salary at Industry best for appropriate candidate submit your CV: hrvsshyd@gmail.com, visit our website: www.veritassainikschool.com, Cell: 9281451379.

NT-MBNR

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

పనులు త్వరగా పూర్తి చేయాలి

- వీసీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

వీసీలో మాట్లాడుతున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

నాగర్‌కర్నూల్, మే 17: రాష్ట్రంలోని అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక వసతుల పనులను పాఠశాలల పునఃప్రారంభం నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులకు సూచించారు. శుక్రవారం సచివాలయం నుంచి రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమి టీ పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పాఠశాలల పునః ప్రారంభం నాటికి ముందే ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన కనీస మౌలిక వసతుల కల్పన పనులు పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ ఉదయ్‌కుమార్ అధికారులతో మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపడుతున్న పనులు నాణ్యతగా ఉండాలన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని 778 ప్రభు త్వ పాఠశాలల్లో తాగునీటి సౌకర్యం, టాయిలెట్స్, ఎలక్ట్రిసిటీ, పెయింటింగ్, బెంచీలు, గ్రీన్ చాక్‌బోర్డు, మైనర్ మరమ్మతు పనులను గ్రామస్థాయి అమ్మ ఆద ర్శ పాఠశాలల కమిటీల తోడ్పాటుతో త్వరగా పూర్తి చేయాలన్నారు. పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడొ ద్దని సూచించారు. పాఠశాలల్లో నల్లాలు లేనిచోట హె చ్‌ఎండబ్ల్యూఎస్ వారితో మాట్లాడి పైప్‌లైన్ ద్వారా పిల్లలకు తాగునీరు అందేలా చూడాలన్నారు. అన్ని ప నులు పూర్తయిన తర్వాత ఫొటోలు తీయించాలన్నా రు. పాఠశాలల్లో అన్ని వసతులతో రాబోయే విద్యా సం వత్సరం ప్రారంభంలో విద్యార్థులకు స్వాగతం పలకా లని సూచించారు. విద్యార్థినీ విద్యార్థులకు డ్రెస్సుల క ట్టు పనులు స్వయం సహాయక సంఘాలకు అప్పగిం చాలని, ఏ సంఘంలోనైనా కెపాసిటీకి తగిన పనులు చేయలేకపోతే ఇతర సంఘాలకు అప్పగించాలని, సకా లంలో డ్రెస్సులు కుట్టేలా క్షేత్రస్థాయిలో ఏపీఎంలు పర్యవేక్షించా లని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరిం చేందుకు అవసరమైన మార్పులు ధరణి మాడ్యుల్స్‌లో చేయడం జరిగిందని కలెక్టర్ ఉద య్‌కుమార్ తెలిపారు. ప్రజావాణి దరఖాస్తు లలో అధికంగా రెవె న్యూ, ధరణి సంబంధిత సమస్యలు అధికంగా ఉన్నా యని, వీటిని ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలన్నారు. ప్రజావాణి కార్యక్రమం పునఃప్రారంభానికి ముందే పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరి ష్కరించాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో ప్రారంభించా మని, చివరి దశలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలె క్టర్లు కుమార్‌దీపక్, సీతారామారావు, ఆయాశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఉమామహేశ్వరుడిని దర్శించుకున్న కలెక్టర్

అచ్చంపేట/అచ్చంపేటరూరల్, మే 17: మండ లంలోని ఉమామహేశ్వరాలయాన్ని శుక్రవారం కలె క్టర్ ఉదయ్‌కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి ద ర్శించుకున్నారు. కలెక్టర్ కుమారుడి జన్మదినాన్ని పు రస్కరించుకొని స్వామివారికి అభిషేకం, అమ్మవా రికి కుంకుమార్చన చేశారు. అనంతరం అర్చకులు కలెక్టర్ కుటుంబ సభ్యులను సన్మానించారు. కార్య క్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసరావు, అర్చకు లు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

వెండి చక్రం వితరణ

నాగర్‌కర్నూల్‌టౌన్, మే 17 : జిల్లా కేంద్రంలోని ఓంనగర్ కాలనీలో గల అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలోని సంతోషిమాత విగ్రహ అ లంకరణ కోసం శుక్రవారం పట్టణానికి చెందిన బుచ్చయ్య, పుష్పమ్మ దంపతులు కిలో వెండి చక్రా న్ని బహూకరించారు.

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

అమ్రాబాద్, మే 17: 2024-25 ఏడాదికిగాను ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తు లను ఆహ్వానిస్తున్నట్లు మండలంలోని మన్ననూర్ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ జయమ్మ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన ఆసక్తి గల అభ్యర్థులు జూన్ 10వ తేదీ లోగా ఆన్‌లై న్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

సామాజిక వర్గాలకు నష్టం

వెల్దండ, మే 17 : స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజ ర్వేషన్లు మార్చుకుంటే సామాజిక వర్గాలకు తీవ్ర న ష్టం జరుగుతుందని, ప్రభుత్వం రిజర్వేషన్లను కొన సాగించడం సమంజసం కాదని కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రమేశ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తీరు మార్చుకో వాలని హితావు పలికారు. గత రిజర్వేషన్లు యథా విధిగా కొనసాగిస్తే కొత్త వారికి అవకాశం లేకుండా పోతుందన్నారు. ప్రభుత్వ పెద్దలు దీనిపై పునరా లోచించి న్యాయం చేయాలని కోరారు.

28న పాత వాహనాల వేలం

నాగర్‌కర్నూల్, మే 17: నాగర్‌కర్నూల్ జిల్లా ఏఆర్ పోలీస్ హెడ్ క్వార్టర్‌లో పాత ద్విచక్రవాహ నాలను ఈనెల 28వ తేదీన బహిరంగ వేలం వేస్తు న్నట్లు ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనే వారు ముందస్తుగా వాహనాలను పరిశీలించాలంటే ఏఆర్ డీఎస్పీని సంప్రదించాలని పేర్కొన్నారు.

క్రికెట్ కిట్ల పంపిణీ

లింగాల, మే 17: మండలంలోని శాయిన్‌పే టలో శుక్రవారం ఎంపీటీసీ మంగమ్మ ఆధ్వర్యంలో క్రీడాకారులకు క్రికెట్ కిట్లు, జిమ్ సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువ కులు మద్యానికి దూరంగా ఉండాలన్నారు. మాన సికంగా, శారీరకంగా ధృడంగా ఉంటే అన్ని రంగా ల్లో రాణించవచ్చన్నారు. కార్యక్రమంలో నాయ కులు లింగస్వామి, రాజు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

పదోన్నతులు, బదిలీల ప్రక్రియపై హర్షం

సీఎంను కలిసిన ఉపాధ్యాయ సంఘాల నాయకులు

నాగర్‌కర్నూల్, మే 17: కోర్టు వివాదాల కారణం గా ఆగిపోయిన ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీ ల ప్రక్రియను త్వర లోనే పూర్తి చేస్తామని విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి బుర్రా వెంకటేశం ప్రకటించడం హర్షణీయమని టీఎస్ యూటీఎఫ్ నాగర్క ర్నూల్ జి ల్లా కమిటీ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. టీఎ స్ యూటీఎఫ్ పక్షాన ఎన్నో పోరాటాల ఫలితంగా ప్రభుత్వం గతే డాది పదోన్నతులు, బదిలీల ప్రక్రియ చేప ట్టగా కొందరు ఉపాధ్యాయులు హైకోర్టును ఆశ్రయిం చడంతో ఆగిపోయిందని తెలిపారు. అయితే టీ ఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జంగయ్య, చావ రవి, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఎప్పటికప్పుడు సమగ్ర సమాచారాన్ని కోర్టుకు అందే లా కృషి చేస్తూ గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రె డ్డిని కలిసి బదిలీల ప్రక్రియ చేపట్టాలని కోరగా తక్ష ణమే స్పందించి ప్రిన్సిపల్ సెక్రటరీకి వెంటనే ప్రక్రి య ప్రారంభించాలని సూచించారన్నారు. ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకొని జూన్‌లోగా బదిలీల ప్ర క్రియను పూర్తి చేస్తామని బుర్రా వెంకటేశం ప్రకటిం చారన్నారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో ఉపాధ్యా యుల రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు కొర్ర శంకర్, స భ్యులు చిన్నయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు రమాదేవి, కోశాధికారి బాలరాజు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ వెంకటేశ్వర్లు ఉన్నారు.

వాలీబాల్ టోర్నీ ప్రారంభం

ఊర్కొండ, మే 17 : మండలంలోని ఊర్కొండ పేట మాజీ ఎంపీటీసీ తాండూరి చంద్రమౌళి స్మార కార్థం మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను శుక్రవారం ఊర్కొండపేట మాజీ సర్పంచ్ అనిత నాగోజీ ప్రారంభించారు. శనివారం ఉదయం 8 నుంచి పోటీలు కొనసాగనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

20 నుంచి బ్రహ్మోత్సవాలు

తాడూరు, మే 17 : మండలంలోని సిర్సవాడ లక్ష్మీనర్సింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 20వ తేదీ నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యుడు మహేశ్వరం శుక్రవారం ప్రక టనలో తెలిపారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

బిజినేపల్లిలో ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఏవో

బిజినేపల్లి, మే 17: రైతులకు నకిలీ విత్తనాలు వి క్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏవో నీతి డీలర్లను హెచ్చరించారు. శుక్రవారం ఆమె మండలం లోని ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సం దర్భంగా మాట్లాడుతూ దుకాణదారులు నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలని, నకిలీ విత్తనా లు అమ్మితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నా రు. ఎరువులు, విత్తనాలు ఎమ్మార్పీ ధర లకే విక్రయించాలన్నారు. ప్రతి షాప్ ముందు ధరల పట్టికను ఉంచాల న్నారు. అనంతరం కోరమాండల్ ఇంట ర్నేషనల్ లిమిటెండ్, శ్రీవెంకటేశ్వర ఫర్టి లైజర్ దుకాణ ఎరువుల శాంపిల్స్ సేక రించి ల్యాబ్‌కు పంపించారు.

ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ

తిమ్మాజిపేట, మే 17 : మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాలను మండల వ్యవ సాయ అధికారి కమల్‌కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ మిషన్‌లో క్రయ విక్రయాలను పరిశీలించి, కేంద్రంలోని పురుగుమం దులు, విత్తనాలు, ఎరువుల నిల్వలను తనిఖీ చేశారు. రైతులకు ఆధార్ కార్డు ద్వారా ఎమ్మార్పీకే ఎరువు లను విక్రయించాలని సూచించారు.

క్షయవ్యాధి నిర్మూలనకుచర్యలు

నాగర్‌కర్నూల్, మే 17: క్షయ వ్యాధి నిర్మూలనకు రాష్ట్ర వ్యాప్తంగా మూకుమ్మడిగా నివారణ చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ తెలి పారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా ఆరోగ్యశాఖ కార్యాలయంలో క్షయవ్యాధిపై నిర్వహించిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 18 సంవ త్సరాలు పైబడిన వారందరికీ ఆగస్టులో క్షయ వ్యాధి నిర్మూలన కోసం టీకాలు వేసేందుకు చర్యలు తీసు కుంటామన్నారు. ఇందుకు గాను ఈనెల 25న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూప ర్‌వైజర్లుకు, ఆశ నోడల్ పర్సన్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జూన్‌లో శిక్షణకు ప్రణాళిక సిద్ధం చేసుకొని జూలైలో కార్యక్రమం నిర్వ హించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఎంహె చ్‌వో సుధాకర్‌లాల్, డాక్టర్ రాజశేఖర్, టీబీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కృష్ణమోహన్, సాయినాథ్‌రెడ్డి, ప్రదీప్, రేణయ్యచారి, నర్సింహ, వాసు, ప్రసాద్ పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

- మూడు తులాల బంగారం, రూ.80వేలు అపహరణ

చిందర వందరగా పడి ఉన్న బీరువాలోని వస్తువులు

కల్వకుర్తి, మే 17 : కల్వకుర్తి పట్టణం రాఘవేంద్ర కాలనీలో గుర్తు తెలియని వ్యక్తులు తాళం వేసిన ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. బీరువా తాళం పగుల గొట్టి మూడు తులాల బంగారు ఆభరణాలు, రూ.80వేల నగదును ఎత్తుకెళ్లారు. అదే విధంగా నాలుగు సంవత్సరాలుగా డబ్బులు దాచి ఉంచుతున్న గల్లాడ బ్బాను చోరీ చేశారు. బాధితుని కథనం మేరకు కల్వకుర్తిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న బాలాగౌడ్ కల్వకుర్తి లోని రాఘవేంద్ర కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఇతని భార్య ఏఎన్‌ఎం. వీరు గురువారం ఉదయం మొక్కులు తీర్చుకునేందుకు మంత్రాలయం రాఘ వేంద్ర స్వామి ఆలయానికి దర్శనానికి వెళ్లారు. దర్శనం ముగించుకొని శుక్ర వారం మధ్యాహ్నం ఇంటికి వచ్చాడు. గేటు, ఇంటి తాళాలు వేసినవి వేసినట్లే ఉన్నాయి. తాళం తీసి లోపలికి వెళ్లి చూస్తే బీరువా తలుపులు తెరిచి ఉన్నాయి. దుస్తులు, బట్టలు చిందర వందరగా పడి ఉన్నాయి. వెంటనే బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బీరువాలో ఉన్న మూడు తులాల బంగారు కమ్మలు, బంగారు ఉంగరాలు, తమ కొడుకు హాస్టల్ ఫీజు కోసం ఉంచిన రూ.80వేలతో పాటు, మైసమ్మ పండుగ చేసేందుకు నాలుగు సంవ త్సరాలుగా డబ్బులు దాచి ఉంచుతున్న గల్లా డబ్బాతో పటు తన భార్య విధులు నిర్వహించేందుకు ప్రభుత్వం ఇచ్చిన ట్యాబ్‌ను దుండగులు ఎత్తుకెళ్లారని బాధితుడు చెప్పారు. బాలాగౌడ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభిం చారు. క్లూస్‌టీం సభ్యులు ఆధారాలు సేకరించారు.

కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

వంగూరు, మే 17 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారం భమైనట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ శుక్రవారం ప్రకట నలో తెలిపారు. సైన్స్, ఆర్ట్స్ గ్రూపుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు, పదో తరగతిలో ఉతీ ర్ణత సాధించిన విద్యార్థులు ఇంటర్‌నెట్ మెమో ద్వారా ప్రవేశాలకు అర్హత పొందవచ్చునని పేర్కొ న్నారు.

విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ కోరారు.

రేపు ఉచిత మెగా హెల్త్ క్యాంపు

కల్వకుర్తి, మే 17 : యెన్నం హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఆదివారం కల్వ కుర్తి పట్టణంలోని బస్టాండ్ వద్ద ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహిస్తు న్నట్లు శుక్రవారం నిర్వాహకులు తెలిపారు. ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి ప్రారంభించనున్న శిబిరంలో ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వ హించడంతోపాటు మందులు అందజేయనున్నట్లు వారు పేర్కొన్నారు. అదేవిధంగా రోగులను ఉచితంగా గమ్య స్థానాలకు చేర్చేందుకు ఉచిత వాహనాన్ని ఎమ్మెల్యే చేతుగా మీదుగా ప్రారంభిస్తున్నామని నిర్వాహకు లు తెలిపారు. ఉచిత వైద్య శిబిరం ఉదయం 10 గంటల నుంచి మధ్యా హ్నం గంట వరకు కొనసాగుతుందని, అవకాశాన్ని వినియోగించుకోవా లని వారు సూచించారు.

ఆరుగురికి జైలుశిక్ష

కల్వకుర్తి, మే 17 : కల్వకుర్తి మండలం ఎంగంపల్లి గ్రామంలో 2020 లో భూతగాదాల్లో ఉన్న ఆరుగురికి కల్వకుర్తి కోర్టు రెండు సంవత్సరాల జైలు శిక్షతోపాటు ఒక్కొక్కరికీ రూ.2వేల జరిమానాను విధించినట్లు ఎస్పీ గైక్వాడ్ చెప్పారు. వివరాల్లోకి వస్తే 2020 సంవత్సరంలో కల్వకుర్తి మం డలం ఎంగంపల్లిలో భూ పంచాయితీలో భాగంగా గ్రామానికి చెందిన చిమ్ముల పర్వత్‌రెడ్డి, చిమ్ముల జంగారెడ్డి, వెంకట్‌రెడ్డి, పొలం సుల్తాన్, కుడుముల మాధవరెడ్డి, ఎడ్మ సందీప్‌రెడ్డిలు తమపై దాడి చేశారని అదే గ్రామానికి చెందిన చెరుకు లక్ష్మమ్మ, అమె కొడుకు చెరుకు కృష్ణ పోలీసు లకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణ జరి పిన కల్వకుర్తి అసిస్టెంట్ సెషన్ జడ్జి శ్రీదేవి పైన పేర్కొన్న ఆరుగురు నింది తులకు రెండు సంవత్సరాలు జైలు శిక్షతోపాటు తలా రూ.2వేల జరిమా నా విధించినట్లు ఎస్పీ తెలిపారు. నిందితులకు శిక్ష పడేలా చేసిన కల్వకు ర్తి సీఐ, ఎస్సై, కోర్టు డ్యూటీ ఆఫీసర్లను ఎస్పీ అభినందించారు.

దరఖాస్తుల ఆహ్వానం

నాగర్‌కర్నూల్, మే 17: 2024-25 ఏడాదికి గాను ఎస్సీ విద్యార్థు లు బెస్ట్ అవెలబుల్ స్కూల్స్‌లో ఒకటో తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసు కోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రామ్‌లాల్ శుక్రవా రం ప్రకటనలో తెలిపారు. ఈనెల 31వ తేదీ నాటికి ఐదు సంవత్సరాలు నిండిన విద్యార్థులు అర్హులన్నారు. అదేవిధంగా బెస్ట్ అవెలబుల్‌స్కూల్స్ రెసిడెన్షియల్‌లో 5వ తరగతి ప్రవేశం కోసం ఈనెల 18 నుంచి జూన్ 7 వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా కలెక్టరేట్‌లోని షెడ్యూల్డ్ కులాల అభి వృద్ధి కార్యాలయంలో దరఖాస్తు ఫారాలను అందజేయాలన్నారు.

నేడు వాసవీ మాత జయంతి

అచ్చంపేటటౌన్, మే 17 : అచ్చంపేట పట్టణంలో వాసవీ మాత జ యంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు వాసవీ కన్యకాపరమే శ్వరి ఆలయ అధ్యక్షుడు చంద్రశేఖర్ శుక్రవారం తెలిపారు. ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించను న్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కోరారు.

రంగారెడ్డికి సన్మానం

కల్వకుర్తి, మే 17 : తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ సలహాదారు డుగా నియమితులైన విశ్రాంత ఎస్‌ఈ నల్లవెల్లి గంగారెడ్డిని గురువారం కల్వకుర్తి ఎత్తిపోతల పథకం సాధన జేఏసీ అధ్యక్షుడు బండెల రాంచం ద్రారెడ్డి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో సహ జిల్లాలోని ప్రాజెక్టులు పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు సంపూర్ణ సహకారాన్ని అందించాలని కోరారు. కల్వకు ర్తి ఎత్తిపోతల పథకంతో పెండింగ్ పనుల పూర్తికి జేఏసీ పూర్తిగా సహకరి స్తుందని, కేఎల్‌ఐ పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసు కోవాలని రంగారెడ్డిని కోరారు. ఎత్తిపోతల పథకాల పెండింగ్ పనులను తనవంతుగా పూర్తి సహకరిస్తానని రంగారెడ్డి హామీ ఇచ్చారు.

ఆలయ నిర్మాణ పనుల పరిశీలన

పెద్దకొత్తపల్లి, మే 17: మండలంలోని ముష్టిపల్లిలో నిర్మిస్తున్న ఆంజ నేయస్వామి ఆలయ పనులను శుక్రవారం హైకోర్టు ప్రభుత్వ న్యాయవా ది డీఎల్ పాండు పరిశీలించారు. స్వగ్రామంలో ఆలయ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలో అదనపు ఎస్పీ సీహెచ్.రామేశ్వర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట ఎంపీ టీసీ ఖాజా, మాజీ సర్పంచ్ కుర్మయ్య, మల్లేశ్, శ్రీనివాసులు ఉన్నారు.

ఉపాధి పనులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

చారకొండ, మే 17 : జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పను లపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా అంబుర్స్‌మెన్ నల్ల జంగ య్య అన్నారు. శుక్రవారం మండలంలోని జూపల్లిలో ఉపాధిహామీ రికా ర్డులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూపల్లి పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్‌అసిస్టెంట్ కూలీలకు పనులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని చెప్పారు. నర్సరీ, ఉపాధిహామీ పథకంలో ఏడు రికార్డులతోపాటు కూలీల మాస్టర్లు సరిగా నిర్వహించడం లేదన్నారు. కూ లీల సమస్యలపై పంచాయతీ కార్యాలయం వద్ద ఫిర్యాదు బాక్స్‌లు ఏర్పా టు చేయాలని చెప్పారు.

అచ్చంపేటలో చిరుజల్లులు

అచ్చంపేటటౌన్, మే 17 : మండల కేంద్రంలో శుక్రవారం ఉరుము లతో కూడిన వర్షం కురిసింది. దీంతో పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని రోజులుగా ఎండలు అధికంగా ఉండడంతో మండల ప్రజలు ఇంటి నుంచి బయటికి రావడానికి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. శుక్రవారం సాయంత్రం ఒక్కసారిగా చిరుజల్లులు కురవడంతో వేసవి తాపం చల్లారినట్లైంది. పట్టణంలోని శ్రీశైలం ప్రధాన రహదారులు వర్షం నీటితో నిండిపోవడంతో పాదచారులకు, వాహనదారులకు ఇబ్బంది కరంగా మారింది. శాశ్వతంగా డ్రైనేజీలను నిర్మించాలని ప్రజలు కోరారు.

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

బిజినేపల్లి, మే 17: ఉరేసుకొని ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడి న ఘటన మండలంలోని శాయిన్‌పల్లిలో శుక్రవారం చోటు చేసుకున్నది. ఎస్సై నాగశేఖర్‌రెడ్డి వివరాల మేరకు గ్రామానికి చెందిన శివ(19) ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ ప్రభుత్వ దవాఖానకు తర లించారు. మృతుడి తండ్రి బాలస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వేస్ట్ ప్లాస్టిక్ యూనిట్ పరిశీలన

తిమ్మాజిపేట, మే 17 : మండల కేంద్రంలోని ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాల యూనిట్‌ను రాష్ట్ర ఎస్‌బీఎం డైరెక్టర్ సురేశ్‌బాబు, సలహాదారు కొండల్ రావు శుక్రవారం పరిశీలించారు. అనంతరం వారు స్థానిక అధికారులతో మాట్లాడారు. గ్రామాల్లో సేకరిస్తున్న చెత్తలో వచ్చే ప్లాస్టిక్ వ్యర్థాలను సెగ్రి యేషన్ చేసిన అనంతరం ఇక్కడ విక్రయించాలా, లేదా ప్రభుత్వం ద్వారా యునిట్‌ను ఏర్పాటు చేయాలా అనే దానిపై చర్చించారు. యునిట్ ఏ ర్పాటు కన్నా, గ్రామాల్లో మహిళా సంఘాల ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి, ఇక్కడ విక్రయిస్తే ఆదాయం వస్తుందన్నారు.

ఆపదలో ఆదుకునే వారు దైవంతో సమానం



నర్సులు, వైద్యులను సన్మానిస్తున్న క్లాస్‌మేట్ క్లబ్ సభ్యులు

అచ్చంపేటటౌన్, మే 17 : ఆపదలో ఆదుకున్న వారు దైవంతో సమానమని క్లాస్‌మేట్ క్లబ్ అచ్చం పేట డివిజన్ అధ్యక్షుడు పెద్ది మురళి అన్నారు. నర్స్‌డే సందర్భంగా శుక్రవారం అచ్చంపేట పట్ట ణంలోని ఏరియా దవాఖానలో విధులు నిర్వహి స్తున్న నర్సులను క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ క్లాస్‌మేట్ క్లబ్ ఫౌండర్ వాస రాఘవేందర్ ఆదేశానుసారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించి నట్లు తెలిపారు. క్లబ్ ఎంతో మంది నిరుపేద విద్యార్థుల ఉన్నత భవిష్యత్‌కు తోడ్పాటునందిం స్తున్నదన్నారు. ఆపదలో దవాఖానకు వచ్చే వారికి నర్సులు వైద్యం అందిస్తూ డిశ్చార్జ్ అయ్యే వరకు సేవలందిస్తా రని కొనియాడారు. అనంతరం వైద్యులు, నర్సులను సత్కరిం చారు. కార్యక్రమంలో క్లాస్‌మేట్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఓరు గంటి సాయిప్రసాద్, కోశాధికారి కొత్ర రమేశ్, క్లబ్ రాష్ట్ర ప్రతిని ధులు బంధం పరమేశ్వరప్రసాద్, కటకం వెంకట్‌రాజ్, పాత్లా వత్ గోపాల్ నాయక్, పోల సాయిరాం, వైద్యుడు తరుణ్, నర్సింగ్ సూపరింటెండెట్ సువర్ణ, మాణిక్యమ్మ, అమీనా బేగం, స్వేత, చందన, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.